VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 05 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 131

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## సిఎంకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అభినందనలు.

వేగుచుక్క న్యూస్: పెద్దపల్లిలో జరిగిన యువ వికాసం బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డిని కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కలిసి, అభినందనలు తెలిపారు

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినాఅభివృద్ధి ఆగదు ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది

**పెద్దపల్లి:**తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మిగతా 2వ పేజీలో



## గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

## రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు

హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్




## వీడిన ఉత్కంఠ..

మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్

అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్

నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం







## సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై హత్యాయత్నం

గోల్డెన్ టెంపుల్‌వద్ద కాల్పులు

భద్రతా సిబ్బంది అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రాణాపాయం

## మా కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకం



### ప్రజా సమస్యల పరిష్కారంలో సింహాల్లా పోరాటం : కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్ధాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

## కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సీఐ వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.




## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

ములుగు జిల్లాలో భారీ భూకంపం

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం

ఇళ్లలో నుంచి బయటకు

పరుగులు తీసిన జనం

వేగుచుక్క

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు.
చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నా

**అమరావతి:** అదానీ ముడుపుల కేసు వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటన చేశారు. జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. తాను పర్సనల్ గా మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి కూడా అడుగు బయటపెట్టరంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు అయిందని%Ò% మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని%Ò%ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు."రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని విమర్శలు గుప్పించారు. అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారంపక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే...ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. "జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశాడు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే... అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. తాను మాట్లాడేది పర్సనల్ కాదని చెప్పుకొచ్చారు. "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు. మీరు మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు. రుషికొండను లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించాయ 1750 కోట్ల ముడుపులు అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది. గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా?"దీనికి వైసీపీ నేతల సమాధానం చెప్పాలి. జగన్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారని వ్యాఖ్యానించారు. ఏపీసీసీ అధ్యక్షురాలుగా%Ò% ప్రభుత్వం, నేతల వైఫల్యాలను ఎత్తి చూపడం తన విధి అని కామెంట్స్ చేశారు. ఇది కూడా పర్సనల్ అని అంటే... ఎలా ? అని వ్యాఖ్యానించారు.

# వీడిన ఉత్కంఠ..

ముంబయి: మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిండే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిండే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫడ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిండే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిందే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. అంతకుముందు మరోసారి సీఎం పదవిని ఇచ్చేందుకు మహాయుతిలోని బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంపై శిందే కలత చెందిన మాట వాస్తవమేనని ఆఠవలే అన్నారు. అయినప్పటికీ, బీజేపీ తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితులు కనిపించట్లేదన్నారు. శిందే ఎదుట ప్రస్తుతం మూడు దారులున్నాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం లేదంటే మహాయుతి కూటమి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం,
అది కూడా నచ్చకపోతే.. కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడమేనని
అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గానూ మహాయుతి కూటమి 230 చోట్ల విజయం సాధించిన సంగతి తెలిసిందే. భాజపా 132 స్థానాలను దక్కించుకోగా, శివసేన 57, ఎన్సీపీ 41 చోట్ల విజయం సాధించింది. మరోవైపు ఏక్‌నాథ్ శిందే కొన్ని రోజులుగా జ్వరం, గొంతునొప్పితో ఇబ్బందిపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు శిందే సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఠాణెలోని ఓ ఆసుపత్రిలో ఆయన చెకప్ చేయించుకున్నారు. ఆయనకు పలు వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

## సుఖ్‌బీర్ సింగ్ బాదల్?పై హత్యాయత్నం

గుర్దాస్‌పూర్: పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌పై కాల్పులు జరిగాయి. మతపరమైన శిక్ష అనుభవించేందుకు స్వర్ణ మందిర్ చేరుకున్న సమయంలో ఓ దుండగుడు బాదల్‌పై కాల్పులు జరిపాడు. పక్కన నిలుచున్న భద్రతా సిబ్బంది అప్రమత్తతతో తృటిలో బాదల్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నిందితుడికి ఖలీస్థాన్ ఉగ్రముఠాతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. శిక్షలో భాగంగా స్వర్ణ దేవాలయ ప్రవేశద్వారం వద్ద సుఖ్‌బీర్ చక్రాల కుర్చీపై కూర్చొని సేవాదార్ (కాపలాదారుడు)గా ఉండగా ఓ వృద్ధుడు ఆయన దగ్గరకు వచ్చాడు. కొన్ని అడుగుల దూరంలోనే ఉన్న అతడు ప్యాంట్ జేబులోంచి తుపాకీ తీసి సుఖ్‌బీర్‌పై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. ఇంతలోనే సుఖ్‌బీర్ పక్కన నిలుచున్న భద్రతా సిబ్బంది దుండగుడి అనుమానాస్పద కదలికలను పసిగట్టారు. తుపాకీ తీసి కాల్చే లోపే దుండగుడిని పక్కకు తోసేశారు. దీంతో తుపాకీ గురితప్పి ఆ తూటా సుఖ్‌బీర్ పక్కనున్న గోడకు తగిలింది. దీంతో సుఖ్‌బీర్‌కు ఎలాంటి హాని జరగలేదు. సుఖ్‌బీర్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని వెంటనే బంధించారు. గుర్దాస్‌పూర్ జిల్లాకు చెందిన నరేన్ సింగ్‌గా గుర్తించారు. అతడికి ఖలిస్థానీ ఉగ్రముఠా బబ్బర్ ఖల్సాతో సంబంధాలున్నట్లు పోలీసులు తెలిపారు. 2004లో బురేల్ జైల్-బ్రేక్ కేసులో ఇతడి హస్తం ఉందని, ఆ ఘటనలో నలుగురు బబ్బర్‌ఖల్సా ముఠా సభ్యులు జైలు నుంచి తప్పించుకున్నారని వెల్లడించారు.
బుధవారం దాడిని ఆపింది రిష్‌పాల్ సింగ్, జస్బీర్‌సింగ్, పర్మిందర్ సింగ్ అనే పోలీసులని అమృత్‌సర్ సీపీ గుర్‌ప్రీత్ సింగ్ భుల్లర్ తెలిపారు. సకాలంలో వారు అప్రమత్తమయ్యారని అభినందించారు. మత విశ్వాసాల కారణంగా స్వర్ణమందిర్ ప్రాంగణంలో పోలీసులను యూనిఫాంలో మోహరించేందుకు అనుమతి లేదని సీపీ వివరించారు. శిరోమణి అకాలీదళ్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మతపరమైన తప్పిదాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. సుఖ్?బీర్ సింగ్ బాదల్ సహా ఆయన అనుచరులు 2007-2017 మధ్య అధికారంలో ఉన్న సమయంలో తప్పులు, మతపరమైన దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని ఆగస్టులో అకాల్ తఖ్త్ తేల్చింది. ఈ విషయంలో పార్టీ చీఫ్ సుఖ్‌బీర్‌ను దోషిగా తేల్చింది. సేవకుడిగా అమృత్‌సర్?లోని స్వర్ణదేవాలయంలో పాత్రలు, బూట్లు శుభ్రం చేయాలని ఆదేశించింది. మంగళవారం తొలిరోజు ఆ శిక్షను సుఖ్‌బీర్ అనుభవించారు. రెండోరోజు శిక్ష అనుభవించేందుకు స్వర్ణమందిర్ వెళ్లారు. మెడలో తప్పు చేసినట్లు రాసి ఉన్న పలకను ధరించి ద్వారం వద్ద కూర్చున్న కొంతసేపటికే ఈ ఘటన జరిగింది.

## భక్తులకు అడిగినన్ని లడ్డూలు

**అమరావతి:** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి దర్శనానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు తమకు ఎంతో ప్రియమైన లడ్డూలు కొనుగోలు చేస్తారు. శ్రీవారి భక్తులకు అడిగినన్ని లడ్డూలు ఇచ్చేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ మేరకు అదనంగా లడ్డూల తయారీకి అవసరమైన పోటు సిబ్బంది నియమించేందుకు సిద్ధమైంది. టీటీడీ ప్రస్తుతం రోజుకు 3.5 లక్షల చిన్న లడ్డూలు, ఆరు వేల పెద్ద లడ్డూలు, 3,500 వడలు తయారు చేస్తుంటారు. తిరుమలతోపాటు తిరుపతి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని ఆలయాల్లో లడ్డూ ప్రసాదాన్ని విక్రయిస్తున్నారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులకు ఒక లడ్డూను ఉచితంగా అందిస్తారు. రోజుకు సుమారు 70 వేల మంది శ్రీవారిని దర్శించుకుంటున్నారు. అంటే 70 వేల ఉచిత లడ్డూలు భక్తులకు అందిస్తారు. భక్తులు తమ బంధువులు, స్నేహితుల కోసం అదనంగా లడ్డూలు కొనుగోలు చేస్తారు. దర్శనానికి వెళ్లకుండా లడ్డూలు కొనుగోలు చేయాలనుకునే భక్తులకు ఆధార్ కార్డుపై రెండు లడ్డూలను రూ. 50లకు విక్రయిస్తారు. వారాంతాలు, ప్రత్యేక రోజుల్లో తిరుమల లడ్డూలకు అధిక డిమాండ్ ఉంటుంది. లడ్డూలకు భక్తుల నుంచి ఉన్న డిమాండ్ ఆధారంగా అదనంగా లడ్డూలు తయారీ చేయాలని టీటీడీ ప్రత్యేక చర్యలు చెప్పట్టింది. డిమాండ్ ఆధారంగా 50 వేల చిన్న లడ్డూలు తయారీకి టీటీడీ సిద్ధం అవుతుంది. దీంతో పాటు 4 వేల పెద్ద లడ్డూలు, 3500 వడలు తయారు చేయాలని టీటీడీ యోచిస్తుంది. వీటని దృష్టిలో ఉంచుకుని పోటు సిబ్బందికి అదనంగా మరో 74 మంది శ్రీవైష్ణవులతోపాటు మరో పది మంది శ్రీవైష్ణవులు కానివారిని నియమించాలని టీటీడీ నిర్ణయించింది. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం మరోసారి రూ.100 కోట్ల మార్క్ దాటింది. వరుసగా 33వ నెల రూ.100 కోట్ల మార్క్ దాటినట్లు టీటీడీ ప్రకటించింది. నవంబర్ నెలలో స్వామివారి హుండీ ఆదాయం రూ.111 కోట్లు వచ్చినట్లు పేర్కొంది. ఈ ఏడాది 11 నెలల్లో హుండీ ద్వారా రూ.1,253 కోట్లి ఆదాయం వచ్చినట్లు తెలిపింది. నిత్యం శ్రీవారి వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. దర్శనం అనంతరం తమకు తగిన విధంగా హుండీ కానుకలు సమర్పించుకుంటారు. స్వామివారికి నిత్యం మూడు కోట్ల నుంచి ఐదు కోట్ల వరకు హుండీ ఆదాయం వస్తుంటుంది. దీంతో నెలకు రూ.100 కోట్లు పైగా శ్రీవారి హుండీ ఆదాయం లభిస్తుంది. ఏడాదికి హుండీ ద్వారా సుమారు రూ.1300 కోట్ల ఆదాయం వస్తుందని టీటీడీ లెక్కలు చెబుతున్నాయి. కరోనా సమయంలో శ్రీవారి హుండీ ఆదాయం కాస్త తగ్గింది. 2022 మార్చి నెల నుంచి ప్రతి నెలా హుండీ ఆదాయం రూ. 100 కోట్ల మార్క్ ను దదాటుతోంది. ఈ ఏడాది జనవరిలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.116 కోట్లు, ఫిబ్రవరిలో రూ.112 కోట్లు, మార్చిలో రూ.118 కోట్లు, ఏప్రిల్ లో రూ.101 కోట్లు, మేలో రూ.108 కోట్లు, జూన్ నెలలో రూ.114 కోట్లు, జులైలో రూ. 125 కోట్లు, ఆగస్టులో రూ.126 కోట్లు, సెప్టెంబర్ లో రూ.114 కోట్లు, అక్టోబర్ లో రూ.127 కోట్లు, నవంబర్ నెలలో రూ.111 కోట్ల హుండీ ఆదాయం వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ నెల హుండీ ఆదాయంతో కలిపితే రూ.1350 కోట్ల పైగా ఆదాయం సమకూరే అవకాశాలు ఉందని తెలుస్తోంది.

## కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

### చరిత్ర చెరిపేస్తున్నారంటూ సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ తల్లిని మూర్తీభవించిన స్త్రీగా రూపొందించారని.. ఆయనపై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చరిత్రను చెరిపేసేందుకు యత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజ్‌పేయీ అధికారంలోకి రాగానే మార్చలేదని గుర్తు చేశారు. 'దేశంలో ఎన్నో చోట్ల అధికార మార్పిడి జరిగింది. తెలుగుతల్లి విగ్రహ రూపం మారలేదు. కన్నడమాత విగ్రహం రూపు మారలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నాలుగేళ్ల తర్వాత రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టిన స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. అధికారం ఉందని సాయుధ బలగాల నడుమ మీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. కానీ, ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదు.' అంటూ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. సింహాలు తమ గాథ చెప్పుకోకపోతే.. వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యమని కేటీఆర్ అన్నారు. 'యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తుంటారు. ఇదే తెలంగాణలో జరుగుతుంది. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం గురించి సీఎంకు ఒక్క మాట రాదు. శ్వేతసౌధం లాంటి అంబేడ్కర్ సచివాలయం గురించి ఒక్క మాట రాదు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఒక్క మాట రాదు. ఈ పదేళ్లలో జరిగిన నిర్మాణాల గురించి సీఎంకు ఒక్క మాట రాదు. ఎందుకంటే పరాజితుల చరిత్రను చెరిపేయాలనే మూర?పు నాయకులు ఉన్నారు. ఈ సీఎం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్టించాలని అనుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని రూపుమాపుతా అంటున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు.' అని కేటీఆర్ అన్నారు.
తమ పదేళ్ల పాలనలో బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుకొన్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మన చరిత్రను ఎలుగెత్తి చాటుకునే ప్రయత్నం చేశామని.. తాము పార్టీ నాయకుల పేర్లు పెట్టి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. తెలంగాణ చరిత్ర శాశ్వతంగా నిలవాలనే ప్రయత్నంతో.. కవులు, కళాకారులకు, సాహితీవేత్తలకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ఆయా ప్రాంతాల దేవుళ్ల పేర్లు పెట్టామన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజూ కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడుతోన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మరో నాలుగేళ్లు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

అమరావతి: కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు. నాలుగు నెలలుగా 104, 108 ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కరెంటు
ఛార్జీలను బాదే పనులు మొదలయ్యాయని విమర్శించారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న రేటు కంటే డబుల్ రేట్ కి ఇసుక అమ్ముతున్నారని అన్నారు. మద్యం షాపులను చంద్రబాబు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఒక్కో బెల్టు షాపుకు రూ. 2 నుంచి 3 లక్షలకు వేలం పాట పెడుతున్నారని చెప్పారు. ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని... జిల్లాల అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

**హైదరాబాద్:** బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం .
గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి. గడచిన 50ఏళ్లలో ఇవాళే తొలిసారిగా హైదరాబాద్ పరిధిలో 5 తీవ్రతకు మించి భూకంపం వచ్చింది.
2020 ఏప్రిల్ 24 ఆసిఫాబాద్‌లో 4.8తీవ్రతతో భూకంపం సంభవించింది. దాని తర్వాత మహారాష్ట్రకు చెందిన బాస్మత్‌లో 4.6 తీవ్రతో 2024 మార్చిలో భూకంపం సంభవించింది. 57 ఏళ్ల కిందట భద్రాచలంలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఏప్రిల్ 13, 1969 న రాత్రి 9గంటల ప్రాంతంలో వచ్చిన ఈ భూకంప కేంద్రాన్ని భద్రాచలానికి 14.2 కిలోమీటర్ల దూరంలో గుర్తించారు. అయితే 20 కిలోమీటర్ల లోతున రావడంతో ప్రభావం తక్కువగా ఉంది. 1969లో వచ్చిన భూకంపానికి సంబంధించి ప్రాణనష్టం జరిగినట్లుగా గుర్తించలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా తీసుకున్నా భూకంపాల తాకిడి ఎక్కువగానే ఉంది. తెలంగాణలో, తెలంగాణకు 300కిలోమీటర్ల పరిధిలో గడచిన 10ఏళ్లలో 17 భూకంపాలు.. 4 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చాయి. ఇవాళ ములుగులో వచ్చిన భూకంపం 40కిలోమీటర్ల లోతులో రావడం వల్ల తీవ్రత అంతగా తెలియలేదు. ఇది గోదావరి వాయువ్య, ఆగ్నేయ ఫాల్ట్ లైన్స్ పరిధిలో జరిగిందని.
. ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఉంటుందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మిలాజీ ఇవాల్టి రిపోర్టులో చెప్పింది. లాతూరు భూకంప కేంద్రం 6కిలోమీటర్ల లోతులో ఉండటం.. మాగ్నిట్యూడ్ కూడా ఎక్కువగా ఉండటం వల్ల దాని ప్రభావం ఎక్కువగా కనిపించింది.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు



హైదరాబాద్: పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరపు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్షల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు.

వేగుచుక్క

# రాకాసి పులి మ్యాన్ ఈటర్ గా మారిందా?



అదిలాబాద్:కంటికి కనిపించదు.. డ్రోన్లకు చిక్కదు.. కాని రక్తం మరిగిన పులి వెంటాడుతోంది. వేటాడుతోంది. అదును చూసి పంజా విసురుతోంది. బలి తీసుకుంటోంది. ఒకరి ప్రాణాలు మింగింది.. మరొకరు చావు బతుకుల మధ్య పోరాటం సాగిస్తున్నారు. రాకాసి పులి మ్యాన్ ఈటర్ గా మారిందా? రక్తం రుచి మరిగిన పులి.. మళ్లీ మళ్లీ పంజా విసురుతోంది. కొద్దిరోజుల క్రితం కుమ్రం బీం జిల్లాలోని దుబ్బగూడలో సురేష్‌పై దాడి చేసిన టైగర్.. రాత్రి ఇటిక్యాల్ పహాడ్‌లో లేగదూడపై పంజా విసిరింది. కాబట్టి అది దుబ్బగూడ నుంచి ఇటిక్యాల్ పహాడ్ వైపు వెళ్లిందని స్పష్టమవుతోంది. దీంతో ఇటిక్యాల్ పహాడ్ గ్రామస్తులు భయంతో వణికిపోతున్నారు. ఎప్పుడు ఎటు వస్తుందో, ఎక్కడ మాటు వేసి పంజా విసురుతుందోనని బిక్కచచ్చిపోతున్నారు.ప్రస్తుతం దానాపూర్ సమీపంలో చక్కర్లు కొడుతోంది. లెటెస్ట్‌గా ఓ మేకల మందపై దాడి చేసింది పెద్దపులి. ఓ మేకను కరుచుకొని వెళ తుండగా మేకల కాపరి ఒక్కసారిగా అరవడంతో అక్కడే వదిలేసి పారిపోయింది. పెద్దపులి దాడిలో మేక గాయపడింది. రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని.. పులి కోసం గాలిస్తున్నారు.ఇటిక్యాల్ పహాడ్‌ను పులి స్థావరంగా మార్చుకుందా!? ఇప్పుడు అందరిలోను ఇదే అనుమానం వ్యక్తమవుతోంది. అక్కడి నుంచే అటుఇటు తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తోందని భావిస్తున్నారు. అటు, అటవీ సిబ్బంది మాత్రం ఇటిక్యాల్ పహాడ్ దాటితే పులి గండం తప్పినట్టేనని అంచనా వేస్తున్నారు. అవతలివైపు మహారాష్ట్ర ఉంది కాబట్టి.. మనకు సమస్య ఉండదని లెక్కలేస్తున్నారు.మరోవైపు ఏ నిమిషాన పులి పంజా విసురుతుందోనని స్థానిక ప్రజలు భయంతో వణికిపోతున్నారు. రైతులు పంట పోలాలకు వెళ్లొద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పులి సంచరిస్తున్న గ్రామాల్లో మాస్కులు పెట్టుకోవాలని సూచిస్తున్నారు. మేడ వెనక భాగంలో మాస్కులు పెట్టుకోవాలని.. మాస్క్ ఉంటే పులి దాడి చేయదంటున్నారు.పులి దాడి నుంచి తప్పించుకోవాలంటే ఎలా? అనే అంశంపై స్థానికులకు కొన్ని సూచనలు చేస్తున్నారు అటవీ సిబ్బంది. కొన్నాళ్లు పొలాల్లోకి వెళ్లవద్దని రైతులకు చెప్తున్నారు. ప్రాణాలు కాపాడుకోవాలంటే పనులు మానుకోవాలని కూలీలకూ సూచిస్తున్నారు. మ్యాన్ ఈటర్‌గా మారిన పులిని వీలైనంత త్వరగా బంధించి, ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే పులి మహరాష్ట్ర వైపు వెళ్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటిక్యాల్ పహాడ్ దాటితే పులి గండం తప్పినట్టేనని అధికారులు బావిస్తున్నారు.

# “అపరచితుడు”ల సిఎం రేవంత్ రెడ్డి వ్యవహారం.



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, డిసెంబర్ 4:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి “అపరచితుడు” ల వ్యవహరిస్తున్నాడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మరచిపోయి ఉత్సవాలు చేసుకోవడం సిగ్గు చేటని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎ ఒక్క హామి అమలు చేయలేదని, కానీ అమలు చేసినట్టు ప్రచారం చేసుకుంటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. మూసి సుందరీకరణ పేరుతో వేలకోట్లు దోచుకోవడాని పేదల ఇళ్లను కూల్చివేసి, ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాదిలో 66 వాగ్దానాలు నెరవేరుస్తామని చెప్పి, ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ లో కొత్త ఎయిర్ పోర్టు నిర్మించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. జక్రాన్ పల్లి లో ఎయిర్ పోర్టు నిర్మిస్తామని, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. జిల్లాలో రెండు లక్షల మంది రైతులకు మాఫీ చేయలేదని పేర్కొన్నారు. మంచిప్ప రిజర్వాయర్ రీడిజైన్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు.**

**చార్జిషీట్ విడుదల సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.**

# శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు




**హైదరాబాద్:**అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ..ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట. ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట. 52 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని కూడా చెప్పుకోవాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. వీటితో పాటు విద్య, వైద్యం అన్ని శాఖల్లో జరిగిన అభివృద్ధిపై వివరిస్తారట. అంతేకాదు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులు..వాటి వడ్డీలు ఇలా అన్ని లెక్కలు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు పెడుతామంటున్నారు హస్తం నేతలు.అయితే ఈసారి అసెంబ్లీ సమావేశాలను గత సెషన్ కంటే బెటర్‌గా యూజ్ చేసుకోవాలని భావిస్తోంది ప్రతిపక్షం బీఆర్ఎస్. ఇప్పటికే ప్రభుత్వ విధానాలపై నిత్యం పోరాడుతూ ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది గులాబీ పార్టీ. అసెంబ్లీ వేదికగా ఆరు గ్యారెంటీలపై గట్టి పట్టు పట్టాలని చూస్తుంది. రుణమాఫీలో లోపాలను వివరించడంతో పాటు ..ఇంకా ఎంతమందికి లోన్ మాఫీ కాలేదో లెక్కలతో సహా వివరించేందుకు రెడీ అవుతోందట.ఇక రైతుబంధుపై కూడా అసెంబ్లీ వేదికగా ప్రశ్నించాలని భావిస్తోంది బీఆర్ఎస్. గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలను ప్రస్తావించనున్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీపై కూడా నిలదీస్తామంటున్నారు గులాబీ నేతలు. పారిశ్రామిక విధానం, మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.మరో ప్రతిపక్షం బీజేపీ కూడా అధికార పార్టీని నిలదీయాలని భావిస్తోంది. ఇప్పటికీ ఆరు గ్యారెంటీలకు సంబంధించి.. 66 అబద్ధాలు అంటూ ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జ్‌షీట్‌ను కూడా విడుదల చేసింది బీజేపీ. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు.. తలా కొన్ని సబ్జెక్టులను తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వ్యూహం రచిస్తోంది కమలదళం.అయితే ప్రతిపక్షాలు ఏయే అంశాలు లేవనెత్తే అవకాశం ఉందో ఇప్పటికే ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగా సమాధానాలు, అవసరమైతే ఎదురుదాడికి కూడా వెనకాడొద్దని వ్యూహ రచన రెడీ చేస్తోందట. బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా శ్వేతపత్రాలు విడుదల చేశారో..అవసరమైతే ఈసారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు.

# మోదం.. ఖేదం...

హైదరాబాద్:ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా.. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి సరికొత్త ఘనత సృష్టించారు. అంతేకాదు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటా కు 500 చొప్పున బోనస్ ఇస్తున్నారు. ఇక మూసి నదిని సుందరీకరించేందుకు అడుగులు పడుతున్నాయి. వచ్చే 50 సంవత్సరాల అవసరాలు తీర్చే విధంగా హైదరాబాదు నగరం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి రేవంత్ ముందడుగు వేస్తున్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్టు సీఎంవో కార్యాలయం ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.. 500 కు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తోంది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే గృహాలకు




ఉచితంగా కరెంట్ సప్లై చేస్తోంది. పంట పొలాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుంది.. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. బాపూ ఘాట్ ప్రాంతంలో అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగర వాసులకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు కంటే మెరుగ్గా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనున్నారు.కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచింది రేవంత్ ప్రభుత్వం.. మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేస్తున్నది. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయిలోనే విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ధరణి పోర్టల్. ఎన్ఐసీ కి అప్పగించారు. మీడియాకు స్వేచ్ఛ కల్పించారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారు. పెట్టుబడులను కూడా భారీగా ఆకర్షిస్తున్నారు. ప్రాంతీయ బాహ్య వలయ రహదారి, రైలు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయడంతో తెలంగాణ దిశ మరింతగా మారనుంది. టైర్ -2 పట్టణాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందించేందుకు ప్రణాళికలు పొందుతున్నాయి. ప్రతినెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు లభిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం ఎదురుగా ఏర్పాటు కానుంది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సానుకూల అంశాలు.లగచర్ల, హైడ్రా, మూసీ నది వెంబటి నిర్మాణాలను పడగొట్టడం, ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకమైన ఆహారం విద్యార్థులకు పెట్టడం, రుణమాఫీ

కొంతమందికి కాకపోవడం వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. రైతు భరోసా కూడా ప్రభుత్వం ఖాతాలలో జమ చేయకపోవడం ఒకింత ఇబ్బందిగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడం లబ్ధిదారుల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిబంధకాలుగా నిలిచాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా వరుసగా విమర్శలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభుత్వాన్ని ఎండగడుతోంది. మొత్తంగా చూస్తే తొలి ఏడాది రేవంత్ రెడ్డికి కేక్ వాక్ కాకపోయినప్పటికీ.. మరి తీసిపారేదగ్గ పరిపాలన మాత్రం కాదని విశ్లేషకులు అంటున్నారు. తొలి ఏడాది రేవంత్ రెడ్డి 100కు 75 మార్కులు తెచ్చుకున్నారని చెబుతున్నారు..

# మిల్లర్ల మెడపై డిపాజిట్ భారం.

**ఒకరు తప్పు చేస్తే అందరూ చేసినట్లేనా ?**

**మిల్లులు నడపడం కష్టంగా మారిందని ఆవేదన.**



వరంగల్:.తెలంగాణ ప్రభుత్వం మిల్లర్ల మెడపై డిపాజిట్ భారాన్ని మోపిందని జిల్లాలోని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరో కొందరు మిల్లు యజమానులు చేసిన తప్పుకు అందరు బాధ్యత వహించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన చెందుతున్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలలో సుమారు 160 రైస్ మిల్లులు ఉన్నాయి. వీరిలో కొందరు రైస్ మిల్లు నడపడం కష్టంగా మారిందని గత రెండు మూడు సంవత్సరాలుగా ఖరీఫ్ రబి సీజన్లో వరి ధాన్యాన్ని తీసుకోవడం లేదు. ఈ రెండు జిల్లాలలో ఉన్న మిల్లర్లు తప్పనిసరిగా ఖరీఫ్ పరిధాన్యాన్ని తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలన్న రీతిలో జిల్లా అధికారులు ఒత్తిడి తీసుకువచ్చారు. దాంతో చేసేది ఏమీ లేక అధికారుల ఒత్తిడి మేరకు జిల్లాల్లో ఉండబడిన కొందరు రైస్ మిల్లర్లు ముందుకు వచ్చి ప్రభుత్వ ఇచ్చిన టార్గెట్ మేరకు పరిధాన్యాలు సేకరించి బియ్యాన్ని ఎఫ్సీఐకి అందించే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు .ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది రైస్ మిల్లర్ల యజమానులు ముందస్తుగా బ్యాంకులలో డిపాజిట్ చేయాలని తీసుకోవచ్చారు. అలాంటి మిల్లులకు పరిధాన్యాన్ని దిగుమతి చేసే ఏర్పాటు చేసినట్లు అధికారులు మిల్లర్లు తెలిపారు. దీని కారణంగా మిల్లులను నిర్వహణ కష్టంగా మారిందని మిల్లర్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల మానసికంగా ఆర్థికంగా భారం పడి నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అనుమకొండ జిల్లాలో 60 రైస్ మిల్లులు ఉండగా 37 మంది రైస్ మిల్లు యజమానులు బ్యాంకులలో నగదు డిపాజిట్ చేసినట్లు అధికారులు తెలిపారు. హనుమకొండ జిల్లాలో పరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుంది. జిల్లాలోని 15 మండలాలలో ఐకెపి కేంద్రాల ద్వారా జిల్లా అధికారులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రోజువారిగా ధాన్యం సేకరణకు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో 11 మండలాలు ఉండగా ఆ జిల్లాలో వరి ధాన్యం సేకరణ ప్రారంభం కాలేదు. ఎక్కువగా నర్సంపేట డివిజన్లో రైతులు వరి పంటను పండిస్తారు. ఆ డివిజన్లో వరి కోతల సీజన్ ప్రారంభం కాకపోవడంతో వరి ధాన్యం సేకరణ వేగం అందుకోలేకపోయింది.అయినప్పటికీ హనుమకొండ జిల్లాలో రైతులు ఐకెపి కేంద్రాల వద్ద పైగాపులు కాయవలసిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితాలు ఉండటం లేదని రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.

**డిపాజిట్ తో మిల్లర్లపై భారం.**

గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైస్ మిల్లర్లపై డిపాజిట్ భారాన్ని మోపిందని మిల్లర్లు అనుకుంటున్నారు. హనుమకొండ జిల్లాలో 60 రైస్ మిల్లులు ఉండగా 37 రైస్ మిల్లర్ల యజమానులు అధికారుల ఒత్తిడి కారణంగా బ్యాంకులలో లక్షల రూపాయలను డిపాజిట్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. డిపాజిట్ చేయనట్లయితే వరి ధాన్యాన్ని మిల్లులకు పంపేది లేదని అధికారులు తమపై తీవ్రమైన ఒత్తిడిని తీసుకువచ్చారని అంటున్నారు. డిపాజిట్ ఏర్పాటుతోపాటు మిల్లుల నిర్వహణ గతంతో పోల్చుకుంటే భారంగా మారిందని, ఈ స్థితిలో ప్రభుత్వం మిల్లర్లను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ మేరకు బియ్యం దిగుమతి కావడం లేదని దాంతో మిల్లర్లపై కూలి కూలిన విధంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి క్వింటాల్ వరి ధాన్యానికి 67 కిలోల బియ్యం రావడం కష్టంగా మారిందన్నారు.

**ఒకరు తప్పు చేస్తే అందరు చేసినట్లేనా ?**

గతంలో రైస్ మిల్లర్లు యజమానులు కొందరు ప్రభుత్వానికి డిఎన్యు అందివ్వకుండా చేసిన తప్పుకు జిల్లాలోని అందరు రైస్ మిల్లర్లు బాధ్యులు కావలసిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పుకు తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని అధికారులు అందరి మిల్లు యజమానులపై భారం మోపటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని సివిల్ సప్లై అధికారులు ఎఫ్సీఐ అధికారులు సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు మిల్లర్లకు పంపిస్తున్న వరి ధాన్యాన్ని పంపిస్తున్న విధంగానే బియ్యాన్ని ఎగుమతి చేసుకోవాలని కోరుతున్నారు. దాన్యంలో వచ్చిన చిన్న చిన్న సమస్యల కారణంగా మొత్తం బియ్యాన్ని ఎగుమతి చేసుకోకపోవడం వల్ల మిల్లర్లపై కోలుకోలేని భారం పడుతుందని తెలిపారు. దీని కారణంగా లక్షలాది రూపాయల భారం మిల్లర్లపై పడుతుందన్నారు పడుతుందన్నారు.

**మిల్లుల నిర్వహణ కష్టంగా మారిందని ఆవేదన.**

తెలంగాణలో రైస్ మిల్లుల నిర్వహణ కష్టంగా మారిందని అనకొండ జిల్లాలోని మిల్లర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం మిల్లర్లపై డిపాజిట్ భారాన్ని మోపి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందుల గురిచేస్తుందని వారు ఆపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పిల్లర్ యజమానుల కష్టాలను పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. మిల్లుల నిర్వహణ ఈ స్థితిలో గతంలో ఎన్నడు లేని విధంగా తయారైందని అంటున్నారు. మిల్లర్లకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సక్రమంగా అందించినట్లయితే భారం తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని మిల్లర్లు తెలిపారు.

వేగుచుక్క

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

## - టియు సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ పిలుపు.

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, డిసెంబర్ 4:**



విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజం నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ కృషి చేయాలని టియు సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. సౌత్ క్యాంపస్ లో మాదక ద్రవ్యాలపై మాదక ద్రవ్యాల నిర్మూలనా సంస్థ వారు ముద్రించిన పోస్టర్ లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగంతో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. భారత దేశాన్ని డ్రగ్స్ లేని దేశంగా మార్చాలని కోరారు. డ్రగ్స్ వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవల మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జూబ్లీహిల్స్ హైదరాబాదులో జరిగిన యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు నిర్వహించిన సమావేశానికి సౌత్ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ 5,6 యూనిట్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంజయ్య బంధెల, డా.హరిత లక్కరాజు హాజరయ్యారని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు వివరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ .రాజేశ్వరి,

ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ లు డా.అంజయ్య, డా.హరిత, హాస్టల్ వార్డెన్ డా.సునీత, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, ఎపిఆర్ఓ డా.సరిత పిట్ల, అధ్యాపకులు డా. మోహన్ బాబు, డా.లలిత, డా.నాగరాజు, డా.వీర భద్రం, డా.నిరంజన్ శర్మ, శ్రీకాంత్, డా.శ్రీమాత, డా.ఆఫ్రీన్ , డా.పోతన్న, డా.కనకయ్య, డా.వెంకట్ రెడ్డి, డా.కిషన్, డా.శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు.

## - నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. రాజా వెంకటరెడ్డి.

## టియులో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు.




**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, డిసెంబర్ 4:**

ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. రాజా వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధ ఆరం యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. రాజా వెంకటరెడ్డి ప్రసంగించారు. విద్యార్థులు ఎవరినైనా మానసికంగా శారీరకంగా భయ భ్రాంతులకు గురి చేస్తే 1997 యాంటీ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం శిక్షకు గురైనచో భవిష్యత్తులో పాస్ పోర్ట్, వీసాల కు అనుమతులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సిహెచ్ హారతి అధ్యక్షత వహించాగా, ఆడిట్ సెల్ డైరెక్టర్, ఆచార్య గంటా చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఆచార్య రవీందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిచ్ పల్లి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల ఆశవాహులకు విఎన్ఆర్ చేయూత.

**బిఇడ్, డిఇడ్ అభ్యర్థులకోసం టెట్ ఉచిత కోచింగ్.**

**టిఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.**





**వేగుచుక్క న్యూస్, కరీంనగర్, డిసెంబర్ 4:**

విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామని, 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకా శాన్ని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలనికోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామా బాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిం చానని, చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని, వారి అభ్యర్థన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా, అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం, టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 4**



: ఆర్మూర్ మండలం పిప్రి సమీపంలోని ఆర్మూర్, వేల్పూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న గురుకులాలను వేర్వేరుగా సందర్శించి వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కూరగాయలు, కోడిగుడ్లు, వంట నూనె, పప్పు దినుసులు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారంగానే ఉన్నాయా? అని తనిఖీ చేశారు. ఆర్మూర్ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి సరఫరా అవుతున్న సన్నబియ్యం నాణ్యతలో ఏమైనా తేడా ఉంటోందా అని మెస్ ఇంచార్జ్ లను ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు లేవని, నాణ్యమైన బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. భోజనం వండడానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. ఆహార పదార్థాలను స్టీల్ డబ్బాలలో భద్రపర్చి, వాటిపై తప్పనిసరిగా మూతలు భిగించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఉదయం, సాయంత్రం సమయాలలో అల్పాహారం, స్నాక్స్ అందించాలని సూచించారు. విజయ డైరీ పాలను వినియోగించాలని, రాత్రి సమయంలో ఏ.ఎన్.ఎం, వాచ్ మెన్ తో పాటు పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వసతి గృహంలోనే బస చేయాలన్నారు. నీటి సంపు, వాటర్ ట్యాంక్ లను పరిశీలించి, మిషన్ భగీరథ నీళ్లు సరఫరా అవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, రెండు గురుకులాల్లోనూ ఆర్.ఓ వాటర్ ప్లాంట్లు లేవని నిర్వాహకులు తెలుపగా, వాటిని ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ తహశీల్దార్ గజానన్, గురుకుల పాఠశాలల నిర్వాహకులు ఉన్నారు.

# ఐఐటి మెగా ఒలంపియాడ్ లో "నలంద"కు రాష్ట్ర స్థాయి ర్యాంకులు.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 4:**









ఐఐటీ మెగా ఒలంపియాడ్ ఈ – అభ్యాస్ అకాడమీ, హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో పట్టణ పరిధిలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. 4వ నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు గత నెలలో రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో మెదటి మూడు రాష్ట్ర స్థాయి ర్యాంకులు నలంద విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు తరగతుల వారిగా, 9వ తరగతిలో సిఎచ్. సహస్ర, అభ్యనాజ్, మాన్విత. 8వ తరగతిలో వి ఎన్. స్ఫూర్తి, శ్రీ హార్షిని, సాయికృప. 7వ తరగతిలో హృదయ శ్రీ, ఆరాధ్య, సాత్విక్ గౌడ్ ఉన్నారు. 6వ తరగతిలో ప్రీతి రెడ్డి, అక్షయ, ఉమాదేవి. 5వ తరగతిలో రిషిక, విలక్షణ, సుదీక్ష. 4వ తరగతిలో మాధవ సాయి, శ్రీనిష్, రక్షిత్ రెడ్డి ర్యాంకులు సాధించారు. విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ బుధవారం సర్టిఫికెట్స్ ను తల్లీ దండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు ఇంచార్జెస్ ఉపాధ్యాయులు సతీష్, సందీప్, శ్వేత, నిఖిల్, రాజశ్రీ లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి.




**ప్రభుత్వ హాస్టల్ లలో నాణ్యమైన భోజనం అందించాలి.**


**పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్.**

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 4:**

ఊపిరాడని గదులల్లో, ర్యాంకుల కోసం ఒత్తిడి పెంచి, విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా బ్యాన్ చేయాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం పిడిఎస్ యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారాపు రాజేశ్వర్ మాట్లాడుతూ, వరుసగా రాష్ట్రంలో శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని,

ర్యాంకుల కోసం మార్కుల కోసం ధనార్జన ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించినటువంటి హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బి. ప్రిన్స్, నాయకులు రాహుల్, రవీందర్, అక్షయ్, ఆకాశ్ పాల్గొన్నారు.




## నేడు "ఈశ్వర్ గ్యాస్ట్రో" ఆసుపత్రిలో ఉచిత హెల్త్ క్యాంప్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 4:**

ఈశ్వర్ గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజ్ మెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నగరంలోని ఖలీల్ వాడీలో గల ఈశ్వర్ గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హెల్త్ క్యాంప్ లో లివర్ వ్యాధులకు సంబంధించిన ఫిబ్రోస్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్న 3గంటల వరకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఒక్క రోజు మాత్రమే ఉచితంగా సేవలు అందిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాల్వంచలో బిఎల్ టియూ ఆందోళన.

## ఎంఎస్ లంగర్ బీడి సెంటర్ తరిలించొద్దని నిరసన.

**వేగుచుక్క న్యూస్, పాల్వంచ, డిసెంబర్ 4:**



మండలంలో గల ఎంఎస్ లంగర్ బీడి సెంటర్ తరిలించొద్దని బహుళ జన బీడి కార్మిక సంఘం (బిఎల్ టియూ) ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు ఆందోళన నిర్వహించారు. దీనితో దిగివచ్చిన యాజమాన్యం సెంటర్ తరలింపు ఉపసంహరిపు చేసుకుంటునట్టు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు మాట్లాడుతూ, పాల్వంచ మండల కేంద్రం లో గత 30 ఏళ్లకు పైగా, 24,బ్రాంచిలతో ఈ బీడీ సెంటర్ నడుస్తుందని అన్నారు. ఈ సెంటర్ ను బీడీ తక్కువగా అవుతుంది అనే సాకుతో నిజాంపేట్, ముస్తాబాద్ కు తరలించాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే మల్కాపూర్, పెద్ద మల్లారెడ్డి బ్రాంచ్ లను నిజాం పేట కు తరలించారని అన్నారు. ఈ విషయంపై బుధవారం 22 గ్రామల బీడీ కార్మికులు, ప్యాకర్లు, బుర్ర కార్మికులు, బీడీ టేకేదార్ల ఆందోళనతో యాజమాన్య దిగి వచ్చి తమ నిర్ణయాన్ని విరమించుకున్నట్టు ప్రకటించారని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యుత్

**అమరావతి:** ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,17,298 ఎస్సీ కుటుంబాలకు, 4,75,557 ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లేలా ఉచిత విద్యుత్‌పై చేస్తున్న దుష్ప్రచారాన్ని దళిత, గిరిజన సోదరులు నమ్మవద్దని కోరారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ వినియోగానికి 200 యూనిట్లు కటాఫ్ గా ఈ పథకాన్ని ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దళిత, గిరిజనులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదటిసారిగా టీడీపీ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఎస్సీ, ఎస్టీలందరూ అర్హులనని స్పష్టం చేశారు. ఈ పథకం విధివిధానాలపై లబ్ధిదారుల్లో ఎవరికైనా అనుమానాలు ఉంటే 1912కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అంధకారంలోకి నెట్టిందని మంత్రి రవి కుమార్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తిరిగిగాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.